# చిన్నారుల స్వచ్ఛ భారత్



శ్రమదానం చేస్తున్న చిన్నారులు



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయుడు

**బెజ్జిపుట్టుగ (కవిటి గ్రామీణం) న్యూస్‌టుడే :** మండలంలోని పెద్దకర్రివానిపాలెం సత్యసాయి సేవా మండలి చిన్నారులు ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. తమ సేవా కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో శ్రమదానంతో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. వీధులు చీపుళ్లతో ఊడ్చారు. రహదారులకు ఇరువైపులా కలుపు మొక్కలు తొలగించారు.

**తలతంపర (కంచిలి), న్యూస్‌టుడే :** ప్రతి పుట్టిన రోజున ఒక మొక్కను నాటుతూ ఇదే సంస్కృతిని ముందు తరాల వారికి అందజేద్దామంటూ స్థానిక ఉపాధ్యాయుడు లింగరాజ్ ప్రసాద్ పట్నాయక్ తన పుట్టిన రోజు సందర్భంగా లొండ పుట్టుగ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆదివారం ఆయన పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఇతర విద్యా పరికరాలు పంపిణీచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.బాలరాజు, ఉపాధ్యాయులు జె.సస్మిత, సీఆర్పీ చంద్రశేఖర్, ఎస్ఎంసీ ఛైర్మన్ గుణానిధి సాహు పాల్గొన్నారు.

**మఠం సరియాపల్లి(కంచిలి), న్యూస్‌టుడే:** మఠం సరియాపల్లిమఠం వీధికి చెందిన యువజన సంఘం ప్రతినిధులు, స్థానిక విద్యార్థులు అంతా కలిసి మఠం వీధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం మాజీ ఎంపీటీసీ సురేష్ ఆధ్వర్యంలో మఠం చెరువు గట్టు, వీధి రహదారికి ఇరువైపుల ఉన్న పరిసరాలను పరిశుభ్రంచేశారు. పిచ్చి మొక్కలు తొలగించారు. చెరువు గట్టు, రహదారి ప్రాంతంలో పూలు, పండ్లజాతి మొక్కలు నాటారు. స్థానిక యువజన సంఘం ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



చెరువుగట్టు, రహదారిపై మొక్కలు నాటుతున్న యువజన సంఘం ప్రతినిధులు